రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనుగొండ సతీష్ సెల్ : 6333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్మిరెడ్డి సెల్ : 9059188532


# ఆకాంక్ష


T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక



రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు,
దస్తావేజుల నకల్,మార్కెట్ వ్యాల్యు,
మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.



పబ్లిష్ : తెలంగాణ | శనివారం 07 -06-2025 | సంపుటి : 01 సంచిక :178 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-
published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# గంధమల్ల రిజర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయలేదు

## మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు

- తిరుమలలాగా యాదగిరి గుట్ట అభివృద్ధి
- యాదగిరి గుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన



**యాదగిరిగుట్ట,జూన్6 (ఆకాంక్ష న్యూస్):**
గంధమల్ల రిజర్వాయర్‌ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

## చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా

- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు



**శ్రీనగర్,జూన్6 (ఆకాంక్ష న్యూస్):**
ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం

మిగతాది 2 లో...

# రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 6 (ఆకాంక్ష న్యూస్):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

## ఆగ్సట్ 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ,జూన్6 (ఆకాంక్ష న్యూస్):**
నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష

మిగతాది 2 లో...

# బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

- అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
- ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**సిద్దిపేట,జూన్ 6 (ఆకాంక్ష న్యూస్):**
అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో

మిగతాది 2 లో...

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

## తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే

- తాత్సారం చేస్తే వదిలే ప్రసకక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి

**హైదరాబాద్,జూన్ 6 (ఆకాంక్ష న్యూస్):**
కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.



మిగతాది 2 లో...

# కాళేశ్వరంపై ఈటెల డొంకతిరుగుడు:అవినీతి జరగలేదన్నట్లుగా వ్యాఖ్యలు

## కెసిఆర్‌తో కుమ్మక్కయినట్లు స్పష్టం

## మండిపడ్డ పిసిసి చీఫ్ హేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,జూన్ 6 (ఆకాంక్ష న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటెల రాజేందర్ బుకాయిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు.కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం

మిగతాది 2 లో...



# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ



ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టెంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా



కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మీషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ-తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కూ ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

## కాళేశ్వరంపై ఈటెల డొంకతిరుగుడు :అవినీతి జరగలేదన్నట్లుగా వ్యాఖ్యలు

కలిగించాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కయినట్లు- స్పష్టమైందన్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈ-టె-లను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు- ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈ-టె-ల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు-ందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు- ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ఎ÷-లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈ-టె-ల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-టె-ల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ- అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ- ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టు-కుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. 'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈ-టె-ల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈ-టె-లపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## గంధమల్ల రిజర్వాయర్‌నును ఎందుకు పూర్తి చేయలేదు



మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండలంలో 66 వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించబోతున్న గంధమల్ల రిజర్వాయర్ కు శంకు స్థాపన చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్, వేద పాఠశాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొలనుపాక-కాల్వపల్లి హైలెవెల్ వంతెన, మోటకొండూరులో ఎంపీపీ, మండలాఫీసు, పోలీస్ స్టేషన్ భవనాలకు కూడా శంకు స్థాపన చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు. అలాగే యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం



హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు-బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు-బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు-కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ద తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ- గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు- విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాలేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.



## ప్రవేశాల పెంపు దిశగా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెఒ ప్రకాశ్‌బాబు

**కాళేశ్వరం (ఆకాంక్ష న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలను పెంచాలని మండల విద్యాధికారి ప్రకాశ్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బడిబాట కార్యక్రమంపై నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన మాట్లాడారు.ప్రతి బడిబయట పిల్లను గుర్తించి, 2.5 నుండి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో, 5 నుండి 9 సంవత్సరాల పిల్లలను ప్రాథమిక పాఠశాలలో, 10 నుండి 15 సంవత్సరాల పిల్లలను ఉన్నత పాఠశాలలో చేర్చాలని సూచించారు. తల్లిదండ్రులు, గ్రామ విద్యాభిమానులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేరదీయాలన్నారు. 15 సంవత్సరాల పైబడిన డ్రాప్ అవుట్ పిల్లలను మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, కాంప్లెక్స్ హెచ్‌ఎం బండం రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మహేష్, కల్పన, ఉపాధ్యాయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపు కోసం కలెక్టర్ పిలుపు



**ములుగు జిల్లా (ఆకాంక్ష న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా ఉపాధ్యాయులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధన విధానాలను తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రచారం జరపాలని, అలాగే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల విజయాలను గ్రామస్థాయిలో తెలియజేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి. పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లోని గిరిజన ఇంటర్ గురుకులలో ప్రవేశాలకు అవకాశం....

**వికారాబాద్(ఆకాంక్ష న్యూస్) :** రంగారెడ్డి-హైదరాబాద్ రీజియన్‌కు చెందిన గిరిజన బాలుర కోసం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు అవకాశం కలిపించనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.2025-26 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో గిరిజన విద్యార్థులకు అడ్మిషన్లు జరుగనున్నాయని ఆయన పేర్కొన్నారు. పదోతరగతి ఉత్తీర్ణత పొందిన గిరిజన బాలురు ఈనెల 10న ఉదయం 11 గంటలకు పాత కొడంగల్ చెరువుకట్ట వద్ద ఉన్న కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న కౌన్సిలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమతో పాటు పదో తరగతి మార్కుల మెమో, స్టడీ, ట్రాన్స్‌ఫర్, కండక్ట్ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ జిరాక్స్, స్పోర్ట్స్, ఆర్ఫన్, %ూఔజ% ధృవీకరణ పత్రాలు, కలర్ ఫోటోలు, రెండు జతల జిరాక్స్ కాపీలు తీసుకురావాల్సి ఉంటుందని సూచించారు. గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన విద్యార్థుల ఆదాయం రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థుల ఆదాయం రూ.2 లక్షలకు మించరాదని స్పష్టం చేశారు.అడ్మిషన్లకు సంబంధించి మరింత సమాచారం కోసం 8333925370 నంబరును సంప్రదించాల్సిందిగా సూచించారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు

## యోగతోనే ఆరోగ్య జీవనం...




**ఓదెల,పెద్దపల్లి జిల్లా (ఆకాంక్ష న్యూస్):** అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ఓదెల మండలం పొత్కపల్లిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పొత్కపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యం వహించింది.ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ, "రోజూ యోగా చేస్తే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండొచ్చు. పోలీస్ శాఖలో పని ఒత్తిడిని తట్టుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుంది," అని వివరించారు.అయితే, ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ ఆర్. ప్రభాకర్ మాట్లాడుతూ %-% యోగా మన దైనందిన జీవితంలో భాగంగా ఉండాలన్నారు. "ప్రతిరోజూ యోగా చేయడం వల్ల మనస్సు స్థిరంగా ఉంటుంది. బీపీ, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులపై నియంత్రణ కలుగుతుంది. అంతేకాకుండా నడుము నొప్పులు, కీళ్ల నొప్పులు, సయాటికా, థైరాయిడ్ సమస్యలు కూడా తగ్గుతాయి," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు అవినాష్, సిబ్బంది రాజమల్లు, శ్రవంతి, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేసేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి చైతన్యం కలిగించిందని పలువురు పేర్కొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో రైతు జీవితాల్లో నూతన ఆదాయం:పుట్ట మధుకర్

**ముత్తారం. పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతుకు భవిష్యత్తులో స్థిర ఆదాయానికి దారితీయగల మార్గమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అభిప్రాయపడ్డారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంట చేతికి రావడం సందర్భంగా గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ, "రైతు పొలం నిండా లాభాన్ని పండించాలంటే పంటల్లో నూతన దిశగా ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఆయిల్ పామ్ ప్రోత్సాహంతో సుమారు మూడేళ్ల కష్టానికి ఇప్పుడు ఫలితాలు లభిస్తున్నాయని



అన్నారు. ఆయిల్ పామ్ 35 ఏళ్లపాటు దిగుబడి ఇవ్వగల సామర్థ్యం కలిగిన పంటగా శాస్త్రవేత్తలు అభిప్రాయ పడుతున్నారని గుర్తు చేశారు. పరంపరాగత పంటలపై ఆధారపడిన రైతుల పరిస్థితి అప్పుల దెబ్బతో చిగురుటాకులా వణికిపోతుంటే, ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక సాగు మార్గాలు రైతులకు భద్రమైన ఆదాయాన్ని ఇచ్చే మార్గంగా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని, రైతు పెట్టుబడులు దొరకక, కరెంట్, నీటి సమస్యలతో విసిగిపోతున్నారని విమర్శించారు. "రైతు ఆత్మవిశ్వాసం పెరగాలంటే నమ్మకంగా వ్యవస్థలు పనిచేయాలి. రైతుకు భరోసా కలిగించలేని పాలన ఎప్పుడు వెనకడుగు వేసేలా చేస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య చేసిన ప్రణాళిక, ఆయిల్ పామ్ సాగుపై చూపిన నమ్మకాన్ని ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని పుట్ట మధుకర్ పిలుపునిచ్చారు.ప్రయోగమే రైతు ఆశ యొక్క ప్రారంభ బిందువు" అనే ధృవ నమ్మకంతో కొత్త పంటల వైపు అడుగులు వేయాలని మధుకర్ సూచించారు.

## జాతీయ ఉపకార వేతనానికి కొత్తూరు విద్యార్థి ఎంపిక.

**ధర్మారం(ఆకాంక్ష న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నెరువట్ల చేతన్ ప్రతిభ చాటుకుంటూ జాతీయ ఉపకార వేతనానికి (%చీఎఎజీఖఔశ్రీ వీముఅం-ఎబఎ-వీవతీఓ ూఎష్ట్రశీశ్రీఖతీంప్ఱజా%) ఎంపికై కుటుంబానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు.చేతన్ ప్రస్తుతం 2024%-%25 విద్యా సంవత్సరంలో తొమ్మిదో తరగతిలో చదువుతున్నాడు. గత ఏడాది ఎనిమిదో తరగతిలో ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా నవంబర్ 24న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీ పరీక్షలో పాల్గొన్నాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో చేతన్ అర్హత సాధించి జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యాడు.ఈ ఉపకార వేతనంతో విద్యార్థికి తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకూ ఏడాదికి రూ.12,000 చొప్పున మొత్తం నాలుగేళ్లపాటు మొత్తం రూ.48,000 వరకూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందనుంది. ఇది అతని ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో దోహదపడనుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో విద్యార్థిని చేతన్‌ను హెడ్‌మాస్టర్ కె. సత్యం, ఉపాధ్యాయులు సుజనా రెడ్డి, పీ. మురళి, ఆర్. శ్రీనివాస చారి, కె. కనకయ్య, ఏ. మధుకర్, ఏవీ. శేషగిరిరావు, బీ. శ్యామల, కె. మల్లయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఏ. మధు



తదితరులు అభినందించారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.చేతన్‌కు ఈ అరుదైన అవకాశాన్ని అందించేందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ విజయంతో మరోసారి గ్రామీణ పాఠశాలల్లోనూ అద్భుత ప్రతిభ ఉట్టిపడుతోందని శిక్షణ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## "ఈటెల బీజేపీ ఎంపీనా..? బీఆర్ఎస్ నేతనా?":జగ్గారెడ్డి సూటి ప్రశ్న

### "కేసీఆర్‌కు క్లీన్ చిట్ ఎందుకు?"-కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలన్న టీపీసీసీ నేత
### "కాళేశ్వరం దోపిడీ గుట్టు త్వరలోనే విప్పుతా":జగ్గారెడ్డి హెచ్చరిక...
### "బీజేపీకి బీఆర్ఎస్‌తో అనుబంధమా?":కాంగ్రెస్ నాయకుడి ఆరోపణలు...

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలతో నిలదీశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ %-% "ఈటెల రాజేందర్ బీజేపీ ఎంపీగా ఉన్నాడా, లేక బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నాడా?" అంటూ సంచలనంగా ప్రశ్నించారు. ఈటెల ఇటీవల మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం అంశంలో కమిషన్ విచారణ ముందే "క్లీన్ చిట్" ఇచ్చిన వ్యాఖ్యలను జగ్గారెడ్డి తప్పుబట్టారు. "ఈటెల వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించాలి. ఆయన ఆ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా?" అని నిలదీశారు. పదేళ్లుగా ప్రధాని మోదీ, హోంమంత్రి




అమిత్ షాలు కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్‌కు ఏటీఎంగా వాడుతున్నారంటూ విమర్శలు చేసిన బీజేపీ నేతలు ఇప్పుడు నిశ్శబ్దంగా ఉండటం ఏమిటి?" అని ప్రశ్నించారు. "ఈటెల రాజేందర్ చేసిన స్టేట్‌మెంట్ డిల్లీ బీజేపీ అనుమతితో వచ్చిందా?" అనే అనుమానాన్ని కూడా వ్యక్తపరిచారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ కాళేశ్వరం అక్రమాలపై పోరాడుతోందని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు అవకతవకలు బయటపెడుతున్నారని పేర్కొన్నారు. "కమిషన్ విచారణ నీ మెడకు చుట్టుకుంటుందని భయపడి, కేసీఆర్‌కు ముందుగానే మద్దతు పలికావా?" అని ఈటెలను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు.అలాగే, "ఈ వ్యవహారాన్ని కిషన్ రెడ్డితో చెప్పి ముందుగా అనుమతితో క్లీన్ చిట్ ఇచ్చావా?" అనే అనుమానాన్ని కాంగ్రెస్ పార్టీకి ఉందని స్పష్టం చేశారు. తాము త్వరలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలను బయట పెట్టనున్నట్లు హెచ్చరించారు. జగ్గారెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త వివాదాలకు నాంది పలికేలా ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఈటెల, కిషన్ రెడ్డి స్పందన ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

- **అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన**
- **స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు**
- **స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హెచ్చరిక**

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చే స్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కో సం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊ యలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.






# ఈడేపల్లి శాఖా గ్రంథాలయంలో ఘనంగా వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం

**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్):** మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ ఈడేపల్లి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమం ఈరోజుతో ముగిసినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం నగరపాలక కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు మచిలీపట్నం సబ్ జైల్ సూపర్డెంట్ పి రమేష్ డివైఈవో శేఖర్ సింగ్ విచ్చేసినారు. ఆత్మీయ అతిథులుగా 45వ డివిజన్ ఇంచార్జ్ పివి ఫణి కుమార్, సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ భాష, ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్, కొట్టే వెంకటేశ్వరరావు విచ్చేసినారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లాడుతూ ఈడేపల్లి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ఆద్యంతం స్ఫూర్తివంతమైన వాతావరణంలో జరిగాయి. విద్యార్థుల ప్రజ్ఞ స్థాయి. సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి వేసవి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగ పడినాయి, ఎన్నో సృజనాత్మ విషయాలు నేర్చుకున్నారని, పిల్లల్లో దాగి ఉన్న మేధాశక్తికి వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో ఉపయోగపడినాయని అభినందించారు. మచిలీపట్నం సబ్ జైలు సూపర్నెంట్ పి. రమేష్ మాట్లాడుతూ "దేశానికి సంపద విద్యార్థులేనని, అటువంటి విద్యార్థులు చిన్ననాటి నుంచే గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటే, బలమైన విద్యార్థి సంపద దేశానికి అందుతుందని, తద్వారా దేశం ప్రగతిపథంలో అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు" డివైఈవో శేఖర్ సింగ్ మాట్లాడుతూ " గ్రంథాలయంతో అనుబంధాన్ని పెంచుకోవాలంటే, మాతృభాష తెలుగు మీద అభిమానం ఉండాలని. తెలుగు భాష మీద మమకారం పెరిగిన కొద్దీ గ్రంథాలయాన్ని సందర్శించే సమయం పెరుగుతుందని చెప్పారు, ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని హితవు పలికినారు. పి. వి ఫణి కుమార్ మాట్లాడుతూ"విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి గ్రంథాలయం ఎంతగానో దోహదపడుతాయని, అటువంటి గ్రంథాలయ సందర్శనను ప్రతి విద్యార్థి తన నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి అని చెప్పారు. అనంతరం, ఈ వేసవి శిక్షణా తరగతులలో పాల్గొని వివిధ రకాల విద్యా కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడమైనది. ఇక్కడ సమ్మర్ క్యాంపులో నేర్పించే జనరల్ నాలెడ్జ్ ,చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్, శ్లోకాలు, క్రాఫ్ట్ వర్క్, కరాటే, కూచిపూడి నృత్యం వంటి తరగతులను ఉచితంగా బోధించిన ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలు కొట్టే సుధీర్ కుమార్, సహాయ ఫౌండేషన్ సభ్యులు తూము రవీంద్ర, అంకాల రామకృష్ణ, షేక్ కాజా, 45వ డివిజన్ ఇన్చార్జి పి. వి ఫణి కుమార్. ఈ 40 రోజులపాటు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించడంలో తనకు సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులకు, అతిథులకు, దాతలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రంథాలయ నిర్వాహకురాలు శ్రీమతి కోనవేంకటేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషగిరి రావు , ఏ. పోతురాజు పి. హరి షన్ రావు, కేశవ, వనజ, హరి శ్రీ, తుమ్మల సత్య సూర్య వరప్రసాద్, లాల్ బహుదూర్ శాస్త్రి, ఎన్ సత్యనారాయణ, పి. మల్లికార్జునరావు, స్రవంతి, షేక్ కాజా, నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈడేపల్లి శాఖ గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సూచన మేరకు జూన్ 10లోపు పనులు పూర్తి చేయాలి

## వసతి గృహాలు పరిశీలించిన నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన నాయకులు

**కోడూరు, (ఆకాంక్ష న్యూస్):** ఎమ్మెల్యే కృషితో బీసీ, ఎస్సీ వసతి గృహాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం కోడూరులోని పలు వసతి గృహాలను మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ నాయకులు పరిశీలించారు. కోడూరు మండలంలోని శ్రీరామపురంలోని బాలుర బీసీ వసతి గృహంలో రూ. 19.50 లక్షలతో జరుగుతున్న మరమ్మత్తు పనులు, సౌకర్యాల కల్పన పనులు పరిశీలించారు. శ్లాబు నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవటానికి పరిశీలించారు. అనంతరం కోడూరు శివారు స్వతంత్రపురంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం పరిశీలించారు. ఈ వసతి గృహంలో రూ. 13.50 లక్షలతో ప్రహరీ నిర్మాణం, హాస్టల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో చేసిన కృషి ఫలితంగా నియోజకవర్గంలోని పద్దెనిమిది వసతి గృహాల మరమ్మత్తులకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ మంజూరు అయినట్లు తెలిపారు. ఈ నిధులతో చేపట్టిన పనులు ఏపీ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - ఏపీ ఈడబ్ల్యూఐ డీసీ పర్యవేక్షణలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు మే నెలాఖరు నాటికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఇటీవల పలు వసతి గృహాలు పరిశీలించి అధికారులకు ఇచ్చిన



సూచనల ప్రకారం జూన్ పదో తేదీలోపు అన్ని వసతి గృహాల్లో చేపట్టిన పనులు పూర్తి చేయాలని కోరారు. నిర్మాణ పనుల్లో నెలకొన్న జాప్యం తొలగించి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను అప్రమత్తపరిచి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ సురేష్ , జనసేన పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పూతబోయిన సీతారత్న సాయిబాబు, బచ్చు వెంకటేష్, కాగిత రామారావు, పెద్ది బాబూరావు, అప్పికట్ల వినోద్, తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం

## కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు

## రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు

## గృహ,వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీలు..ఇఎంఐలు

**ముంబై,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్బీఐ నివేదిక ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు- మరో 75 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు- 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శు భవార్త అనే చెప్పాలి. నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు- తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది. ఫ్లోటింగ్ రేట్పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు- ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు-తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ. 50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ. 43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ. 3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ. 7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ. 50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ. 14.78 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటు-ంది. ఎక్స్టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్బీఐ నిబంధనలు చెబుతున్నాయి.

# పర్యాటకులను టార్గెట్ చేసి మానవత్వంపై పాకిస్థాన్ దాడి చేసింది: ప్రధాని మోదీ



**ఆకాంక్ష డెస్క్ :** పెహల్గామ్లో పర్యాటకులను టార్గెట్ చేసి మానవత్వంపై, కశ్మీరీలపై పాకిస్థాన్ దాడి చేసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. చీనాబ్ నదిపై బ్రిడ్జ్ను ఓపెనింగ్, వందేభారత్ రైలుకు పచ్చజెండా ఊపిన తర్వాత జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో మత కల్లోలాలు సృష్టించాలన్న ఉద్దేశంతో పాకిస్థాన్ ఉన్నట్లు ఆయన ఆరోపించారు. జీవనోపాధి కోసం పర్యాటకంపై ఆధారపడుతున్న కశ్మీర్ ప్రజలను పాకిస్థాన్ దోచుకున్నదని తెలిపారు. పర్యాటకం ఇక్కడ ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించిందని, ప్రజల మధ్య అది ఒక బంధాన్ని ఏర్పర్చుకున్నదని, కానీ దురదృష్టవశాత్తు, పొరుగుదేశం మానత్వానికి, సామరస్యానికి, పర్యాటకానికి శత్రువుగా తయారైందని ఆరోపించారు. పాకిస్థాన్ పేదల కడుపు కొడుతున్నదని, ఏప్రిల్ 22న పెహల్గామ్లో జరిగింది అదే అని, పెహల్గామ్లో మానవత్వం, కశ్మీరతత్వంపై పాకిస్థాన్ అటాక్ చేసిందన్నారు. కశ్మీర్ ప్రజల ఆదాయాన్ని దోచుకునేందుకు టూరిస్టులపై పాక్ దాడికి పాల్పడిందన్నారు.

# దేవనార్ బ్లైండ్ స్కూల్ను విద్యార్థులకు రెడ్క్రాస్ బృందం ఆహారం పంపిణి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** హైదరాబాద్ జిల్లాల రెడ్క్రాస్ ఆద్వర్యం లో బేగంపేటలోని దేవనార్ బ్లైండ్ స్కూల్ను సందర్శించి అంధ పిల్లలకు ఆహారం మరియు పాల ప్యాకెట్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సిని నటులు మురళి మొహం ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు బోజన పంపిణి చేసారు. అలాగే రెడ్క్రాస్ బృందం చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి , యూత్ కన్వీనర్ మణిదీప్ మరియు మీడియా కన్వీనర్ నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిని నటులు మురళి మాట్లాడుతూ భవిష్యత్తులో దేవనార్ బ్లైండ్ స్కూల్మరింత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# రేవంత్, ఉత్తమ్.. చంద్రబాబుకు దాసోహం అయ్యారు: హరీష్ రావు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు.. ఎపి సిఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటుంటే.. ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా చంద్రబాబు ఇంటికి వెళ్ళి బజ్జీలు తిని వచ్చాడని.. అప్పటినుండి చంద్రబాబుకు ఎదురు చెప్పడం లేదని దుయ్యబట్టారు. కృష్ణా నది జలాల్లో మన వాటాలో ఉండే 65 టీఎంసిల నీళ్ళు వాడుకోకుండా.. ఆంధ్రాకు వదిలేస్తున్న చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని హరీష్ రావు మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డిని మించి పోతున్నాడని ఎద్దేవా చేశారు. హరీశ్ రావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడి సీఎం అయ్యాడు. నేను ఆయనకంటే కంటే తక్కువ అబద్ధాలు ఆడాను.. అందుకే సీఎం కాలేదు అనుకొని ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నాడు. ఉత్తమ్ ని మీడియా వాళ్లు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి అడిగితే నేను ఇంక ప్రిపేర్ అయ్యి రాలేదు అంటున్నాడు. గతంలో కూడా అసెంబ్లీలో ఇలాగే ప్రిపేర్ అయ్యి రాలేదు అన్నాడు. నీటిపారాదుల శాఖ మంత్రిగా ఇంత అసమర్థతగా ఉంటారా?. కేబినెట్ మీటింగ్ లో బనకచర్ల ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదు?. చంద్రబాబు గోదావరి నీళ్లు అక్రమంగా తరలించుకపోతుంటే సుప్రీం కోర్టుకు వెళ్లి ఆపే బాధ్యత మీకు లేదా?. రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ లో ప్రధాన మంత్రిని ఎందుకు ప్రశ్నించలేదు?" అని నిలదీశారు.

# భారత్ లో 5 వేలు దాటిన కరోనా కేసులు



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** దేశంలో క్రమంగా మహమ్మారి కరోనా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా ఇండియాలో కోవిడ్ కేసులు 5000 దాటాయి. గత 24 గంటల్లో కొత్తగా 500 కరోనా కేసులు, నాలుగు మరణాలు సంభవించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 5364కు చేరుకున్నాయి. అత్యధికంగా కేరళలో యాక్టివ్ కేసులు 1679కు చేరుకున్నాయి. తరువాత గుజరాత్ (615), పశ్చిమ బెంగాల్ (596), ఢిల్లీ(592) ఉన్నాయి. గత 24 గంటల్లో కేరళలో రెండు మరణాలు సంభవించగా, కర్ణాటక, పంజాబ్లో ఒక్కొక్కరు మరణించారు. గత 24 గంటల్లో 764 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ కేసుల పెరుగుదల నేపథ్యంలో, ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.

# బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసిన నిందితుడి కాల్చివేత



**లక్నో(ఆకాంక్ష న్యూస్) :** మూడేళ్ల బాలికను ఎత్తుకెళ్లి చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితుడిని పోలీసులు కాల్చి చంపారు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దంపతులు బాలిక కలిసి ఆరుబయట పడుకున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో బాలిక ఏడుపు వినిపించడంతో ఓ వృద్ధుడు ఆ దంపతులకు సమాచారం ఇచ్చాడు. 500 మీటర్ల దూరంలో బాలిక కనిపించడంతో లోకబంధు ఆస్పత్రికి తరలించారు. బాలిక ప్రైవేటు పార్ట్స్ వద్ద గాయాలు ఉండడంతో అత్యాచారం జరిగిందని వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిసి కెమెరాలు ఆధారంగా దీపక్ వర్మ అత్యాచారం చేసి ఉంటాడని గుర్తించారు. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని దేవి కేడా ప్రాంతంలో అతడు సంచరిస్తుండగా పోలీసులు లొంగిపోవాలని కోరారు. పోలీసులపై దీపక్ కాల్పులు జరపాడు. దీంతో నిందితుడిపై పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు.

# సిడబ్ల్యుసి, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్టా తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కేబినేట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం జరిగిందని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ తెలిపారు. సాంకేతిక కమిటీ, కేబినెట్ కమిటీ సిఫార్సు మేరకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ను జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ విచారించింది. విచారణ ముగిసిన అనంతరం రాజేందర్ మీడియాతో మాట్లాడారు. సిడబ్ల్యుసి, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్టా ప్రాజెక్టు లొకేషన్ తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు చేశామన్నారు. నిధుల కొరత దృష్టా కాళేశ్వరం కార్పోరేషన్ ఏర్పాటు చేశామని, ప్రారిశ్రామిక, తాగునీటి వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డిపిఆర్‌లో ఉందని స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా? అని ఈటెలను కమిషన్ ప్రశ్నించింది. బ్యారేజీల నిర్మాణ అంశాలన్నీ నీటిపారుదల శాఖ కిందకే వస్తాయని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను ఇవాళ కమిషన్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది.

# నాలాల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** నాలాల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వచ్చే నాలుగు నెలల పాటు నాలాలపైనే దృష్టి పెడుతామని, హైదరాబాద్‌లో వరద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని, నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని, నాలాలపై పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమణల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడకూడదని హెచ్చరించారు. రసూల్‌పురా నాలాపై ఆక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు శవరాజకీయాలు చేస్తున్నారు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు శవరాజకీయాలు చేస్తున్నారని ఎఐసిసి సంపత్ కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగానే ధన్వాడ ఘటన జరిగిందని, రైతులపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీకి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అనుమతి ఇవ్వలేదని సంపత్ కుమార్ తెలియజేశారు. రైతుల భూములను ప్రభుత్వం లాక్కోలేదని స్పష్టం చేశారు. ప్రజల జీవితాలతో హరీష్‌రావు రాజకీయం చేయొద్దని సూచించారు. జోగులాం బ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలో పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యా క్టరీ నిర్మాణంపై 12 గ్రామాల ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే.

# యోగా సాధనతో రుగ్మతలు దూరం:జిల్లా కలెక్టర్

## కూచిపూడి గ్రామంలో యోగా కార్యక్రమం నిర్వహించిన జిల్లా యంత్రాంగం

- కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు, ప్రజలు..
- ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు నిర్వహించిన యోగా శిక్షకులు.



**మొవ్వ, (ఆకాంక్ష న్యూస్):** ప్రతి రోజు యోగా సాధనతో రుగ్మతలకు దూరంగా ఉండవచ్చని, మానసిక ఉల్లాసం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమములు ఒక నెల పాటు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం మొవ్వ మండలం, కూచిపూడి గ్రామంలోని జిమ్ ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీసమేతంగా పాల్గొనగా, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలతో పాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు.ప్రజలు మైదానంలో ఆసనాలు వేసేందుకు వీలుగా పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. పెద్ద బ్యానర్ పై కూచిపూడి నృత్య భంగిమ ఆకృతిని ముద్రించి, వచ్చిన ప్రజలను ఆ ఆకృతిలో కూర్చోబెట్టి ఆసనాలు నిర్వహించిన దృశ్యం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మచిలీపట్నంలో యోగ కార్యక్రమంలో పాల్గొన్నానని, దాని ప్రాముఖ్యతను గుర్తించిన తాను నాటి నుంచి నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా తన శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయని, శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నాణ్యమైన నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, ఒత్తిడిని జయించడం వంటివి యోగాతోనే సాధ్యమైందని కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. యోగాను ప్రతిరోజు సాధన చేయడం ద్వారా ఆరోగ్యం కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని, వారి జీవనశైలిలో భాగం చేసుకోవాలని కోరారు. యోగ సాధనకు రూపాయి ఖర్చు కూడా అవసరం లేదని, చిన్నపాటి స్థలంలో, ఆన్లైన్లో లభ్యమయ్యే వీడియోలు ద్వారా సాధన చేస్తూ ప్రయోజనం పొందవచ్చన్నారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ కార్యక్రమంలో యోగా చేసిన అర్ధగంటలోనే యోగ విశిష్టతను గ్రహించానని, ఇక నుండి ప్రతిరోజు యోగా సాధన చేస్తానన్నారు. శ్వాస మీద ధ్యాస లక్ష్యంగా చేసే యోగ వల్ల మనిషికి ఆయుష్షును పెంచుతుందని, మానసిక ఒత్తిడిని జయించడం, భావోద్వేగాలు ఆధీనంలో పెట్టుకోవడంలో యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంత విశిష్టత కలిగిన యోగ గొప్పతనాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ



యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచం యావత్తు ఔరా అనిపించేలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగ అతి ప్రాచీనమైన విద్య అని, ప్రతిరోజు యోగా సాధన కోసం కొంత సమయాన్ని కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహిస్తుందన్నారని, ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారన్నారు. అంత గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకున్న యోగాను ప్రతి ఒక్కరు వారి జీవన శైలిలో భాగం చేసుకోవాలని సూచించారు.అనంతరం యోగా శిక్షకులు, కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు, నాట్య గురువు డాక్టర్ వేదాంత రాదే శ్యామ్ తదితరులను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.

### కూచిపూడి నాట్యకళ వస్తువుల తయారీ స్టాల్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్:

కూచిపూడి గ్రామాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు ఆదాయ వనరులను పెంపొందించడంలో భాగంగా, గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు కూచిపూడి నాట్యకళకు అవసరమైన నాట్య వస్త్రాలు, గజ్జెలు, జడలు, గిల్టు నగలు తదితర వస్తువులను తయారు చేసి జిమ్ ప్రాంగణంలో ప్రదర్శనగా ఉంచిన స్టాల్ ను యోగా కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి వారితో ముచ్చటించారు. తయారు చేసిన వస్తువులను అమ్ముకునేందుకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని వారు ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. వారికి మార్కెటింగ్ సౌకర్యాలతో పాటు అవసరమైన శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని, తద్వారా వారి జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, ఏపీ పర్యాటక శాఖ ఏడి లజ్వంతి నాయుడు, ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి రామలక్ష్మణరావు, డి ఆర్ డి ఏ పిడి హరిహరనాథ్, తహసిల్దార్ మస్తాన్, ఎంపీడీవో విమా దేవి, ఆయుష్ తదితర శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు:జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నాం
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేస్తున్నాం
- సర్వమత సమ్మేళనమైన భారత దేశంలో ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవాలి



**బాపట్ల, (ఆకాంక్ష న్యూస్):** సర్వమత సమ్మేళనమైన భారతదేశంలో ఒకరి మనోభావాలను మరొకరు గౌరవిస్తూ మత సామరస్యాన్ని చాటి చెప్పాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శుక్రవారం ముస్లిం సోదర, సోదరీమణులకు, బక్రీద్ పర్వదినాన్ని జరుకొనే పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. త్యాగానికి ప్రతీక అయిన ఈద్ అల్ అధా (బక్రీద్ పర్వదినాన్ని) జూన్ 7 న శనివారం నిర్వహించనున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను జిల్లా పోలీస్ యంత్రాంగం చేసింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు. ఐక్యత, ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా చర్యలను తీసుకున్నామన్నారు. ఇప్పటికే ముస్లిం, ఇతర మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. భద్రత మరింత బలోపేతం చేయడంలో భాగంగా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్లను నిఘా కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సోషల్ మీడియా ఇతర డిజిటల్ మాధ్యమాల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరు వ్యాఖ్యానించినా, వదంతులు వ్యాపింపజేసినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వ మత సమ్మేళనమైన భారతదేశంలో అన్ని మతాల ఆచారా, సంప్రదాయాలను గౌరవించాలని ప్రజలకు సూచించారు. ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకుంటూ, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో సంతోషంగా బక్రీద్ పర్వదినాన్ని జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఎవరైనా మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా, వదంతులను వ్యాపింపజేస్తున్నట్లు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ అధికారులకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్లు 112/100 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# మలేరియా మాసోత్సవాల పోస్టర్ లాంచ్....విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలో గల తన చాంబర్లో మలేరియా మాసోత్సవాలు పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు ఉత్పత్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు పోస్టర్ల, కరపత్రాల ద్వారా ప్రతి సచివాలయంలో అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ఫ్రైడే- డ్రై డే గా పాటించాలని, నీటి నిల్వలు పరిసర ప్రాంతాల్లో లేకుండా చూసుకునేటట్టు చర్యలు తీసుకుని, పూల కుండీలు, రెఫ్రిజిరేటర్ లోని నిల్వ ఉన్న నీరు, టైర్లు, కాళీ తొట్లు, రుబ్బు రోళ్ళు, పాడైపోయిన బక్కెట్లు, క్రమ తప్పకుండా ప్రతి ఫ్రైడే ఖాళీ చేసుకుని తమ వంతు బాధ్యతను ప్రజలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, బయాలజిస్ట్ సూర్యకుమార్, సానిటరీ సూపర్వైజర్లు శివరామకృష్ణ, సలీం, సోమరాజు, రమేష్ పాల్గొన్నారు.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం:సబ్సిడీపై విత్తనాల సరఫరా

**గుంటూరు,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

# ఎన్నో ప్రత్యేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన

- విపరీతమైన గాలులు..భకంపాలను తట్టుకునేలా నిర్మాణం
- భారత్ సహా అనేక విదేశీ కంపెనీల కలయికతో బ్రిడ్జి పూర్తి
- ఈఫిల్ టవర్ కన్నా, కుతుబ మినార్‌కన్నా అత్యంత ఎత్తు

**శ్రీనగర్,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గాన్ని ప్రారంభించారు. ఇది ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. నిర్మానం మొదలు, ఎత్తు వరకు అన్నీ ప్రత్యేకతలు దీని సొంతం. ఈ ప్రాజెక్టు కశ్మీర్ లోయను మిగతా ప్రాంతాలను అనుసంధాస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అత్యంత కీలకమైన విషయం ఏంటంటే.. కొత్త రైల్ మార్గంలో ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ వంతెనను నిర్మించారు. అదే చీనాబ్ రైల్వే వంతెన. ఈ మార్గంలో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. చీనాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో దీనిని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వంతెన. ఇది ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తు, ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే ఐదు రెట్లు ఎత్తుగా ఉంటుంది. ఈ వంతెన కాట్రా, శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని 3 గంటలు తగ్గించనుంది. ఇది ఉదంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో భాగం. ఈ వంతెన సలాల్ ఆనకట్ట సమీపంలో చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడువుతో నిర్మించారు. ఈ వంతెనను తీవ్రమైన భూకంపాలు, భారీ స్థాయిలో గాలులు వీచినా తట్టుకుని నిలబడేలా నిర్మించారు. ఈ అద్భుతమైన వంతెన నిర్మాణం వెనుక చాలా కంపెనీల శ్రమ దాగి ఉంది. విపత్కర పరిస్థితుల్లో, కఠినమైన భూభాగాల్లో ఈ వంతెనను నిర్మించడానికి అంతర్జాతీయ స్థాయిలోని కంపెనీలు, భారతీయ సంస్థలు సంయుక్తంగా పనిచేశాయి. వంతెన రూపకల్పన, నిర్మాణ బాధ్యతలను వీఎస్ఎల్ ఇండియా, దక్షిణ కొరియాకు చెందిన అల్ట్రా కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పగించారు. దీని పునాది డిజైన్ బాధ్యతను బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు అప్పగించారు. ఇక పునాది స్థిరత్వాన్ని ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్లేషించింది. ఈ వంతెనను బ్లాస్ట్ ప్రూఫ్‌గా నిర్మించడంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంసంథ కూడా భాగస్వామ్యమైంది. ఫిన్లాండ్‌కు చెందిన డబ్ల్యూఎస్పీ గ్రూప్ వయాడక్ట్, ఫౌండేషన్‌లను రూపొందించగా.. జర్మన్‌కు చెందిన లియోన్‌హార్డ్ ఆండ్రా కంపెనీ ఆర్చ్‌ను రూపొందించింది. చీనాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ చేశారు. 'జూన్ 6, జమ్మూ కశ్మీర్ ప్రజలకు నిజంగా ప్రత్యేకమైన రోజు. రూ. 46,000 కోట్ల విలువైన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం జరుగుతుంది. ఇది ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అసాధారణ మైన నిర్మాణ శైలితో పాటు చీనాబ్ రైలు వంతెన జమ్మూ, శ్రీనగర్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. అంజి వంతెన భారతదేశంలోనే మొట్టమొదటి కేబుల్ స్టేడ్ రైలు వంతెనగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

**ఇస్లామాబాద్,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్–పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్–పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయఅని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్–పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్–పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు–ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

- మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం
- మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్

**రాయ్‌పూర్,జూన్ 6 (ఆకాంక్ష న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు– రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.



# ఈ నెల 8 ,9 వ తేదీలలో చేప మందు ప్రసాదం పంపిణీ




**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** ఈ నెల 8 ,9 వ తేదీలలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో చేప మందు ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్లు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు శుక్రవారం హ్గంది భవన్ లో మీడియా సమావేశం లో ,మాట్లాడుతూలి గత 175 సంవత్సరాల నుంచి ఉబ్బసంతో బాధపడుతున్న వారికి చేప మందు ప్రసాదం బత్తిని కుటుంబ సభ్యుల ద్వారా ఇవ్వడం జరుగుతుందిలి చేప మందు ప్రసాదాన్ని ప్రత్యేక ప్రణాళిక తో గతంలో కంటే ఎక్కువ క్యూ లైన్లు ఏర్పాటు చేసిన వివిధ సంస్థల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 32 క్యూ లైన్లు ఉంటే ..ప్రస్తుతం 42 క్యూ లైన్లు ఏర్పాటు చేశామని,అధికారులను సమన్వయం చేసి ఫిషరీస్ డిపార్ట్ మెంట్ ద్వారా లక్షకు పైగా చేప పిల్లల ప్రసాదం పంపిణీ చేయబోతున్నామన్నారు.గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా చేప ప్రసాదం మందు పంపిణీచేస్తున్నామని, టీ పిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ఏ కోశానా సమస్యలు తలెత్తకుండా చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చేప మందు ప్రసాదం కోసం బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక ,జమ్మూ కాశ్మీర్తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేశామని, ఎంతమంది వచ్చిన చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై చేప మందు ప్రసాదం వినియోగించుకోవాలని మెట్టు సాయికుమార్ విజ్ఞప్తి చేసారు.చేప మందు ప్రసాదం కోసం సమయనుసారం ప్రత్యేక టోకెన్లు ఇస్తున్నామన్నారు.

# రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కమల్ హాసన్



**చెన్నయ్(ఆకాంక్ష న్యూస్) :** ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభ కు నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం తమిళనాడు సచివాలయంలో డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.కాగా, ఇటీవలే చెన్నైలో నిర్వహించిన తన చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దాంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్‌ను కమల్ వాయిదా వేసుకున్నారు. సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు అప్పట్లో తెలిపారు. అయితే, 'థగ్ లైఫ్' చిత్రం గురువారం విడుదల కావడంతో నేడు నామినేషన్ దాఖలు చేశారు. కమల్‌తో పాటు మరో ముగ్గురు డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు. సిట్టింగ్ ఎంపీ, సీనియర్ న్యాయవాది పి విల్సన్, రోకియా మాలిక్, మాజీ ఎమ్మెల్యే శివలింగం ఇవాళ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు.కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి కమల్ హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యం పూర్తి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాదు డీఎంకే తరపున ఆయన తమిళనాడులో ప్రచారం కూడా చేశారు. దాంతో ఆయన రాజ్యసభలో అడుగుపెట్టేందుకు డీఎంకే పూర్తి సహకారం అందించనుంది. జూన్ 19న జరిగే రాజ్యసభ ద్వై వార్షిక ఎన్నికల్లో ఆయనను పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు ఎంఎన్‌ఎం గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఎంఎన్‌ఎం కమల్ హాసన్ పేరును ప్రతిపాదించగానే రాజ్యసభ సీటును ఆయనకు కేటాయిస్తున్నట్టు మిత్రపక్ష పార్టీ డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. 2024లో ఎంఎన్‌ఎం పార్టీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి స్టాలిన్ ఈ కేటాయింపు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, ప్రస్తుతం ఎంఎన్‌ఎం పార్టీకి శాసనసభ, పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు.

# శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా గణపతి రూపం

## ఖైరతాబాద్ మహాగణపతి ఎత్తు 69 అడుగుల

## నిర్జల ఏకాదశి పురస్కరించుకున్న కర్రపూజ





**హైదరాబాద్,జూన్6 (ఆకాంక్ష న్యూస్) :** హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు ఈ ఏడాది శంకుస్థాపనగా కర్ర పూజ ఘనంగా నిర్వహించారు. నిర్జల ఏకాదశి సందర్భంగా శుక్రవారం సంప్రదాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ మహాగణపతి భక్తులకు 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. ఈసారి గణపతి రూపాన్ని శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా రూపొందిస్తున్నారు. మహాగణపతికి కుడి వైపు శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి దర్శనమిస్తే, ఎడమవైపు లలిత త్రిపురసుందరి మరియు శ్రీ గజ్జలమ్మ దేవి కూడా కొలువై ఉంటారు. ఉత్సవ సమితి సభ్యులు ఈ ఏడాది గణపతి రూపాన్ని అధికారికంగా విడుదల చేశారు. భక్తులకు విశేషంగా ఆకర్షించే విధంగా రూపొందిస్తున్న ఈ గణేశ్ విగ్రహం నిర్మాణం త్వరలో ప్రారంభమవనుంది. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ఉత్సవ కమిటీలు సిద్ధంగా ఉన్నాయి.కార్యక్రమానికి ఖైరతాబాద్ మహాగణపతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమాన్ని శ్రీగణేష్ ఉత్సవ కమిటీ–ఖైరతాబాద్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కర్ర పూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. రెండు ఉత్సవ కమిటీల అధ్యక్షుడిగా దానం నాగేందర్ నేతృత్వంలో కర్ర పూజ జయప్రదంగా ముగిసింది.



# పేద విద్యార్థిని ఉన్నత విద్యకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



**మచిలీపట్నం,(ఆకాంక్ష న్యూస్):** మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఒక పేద విద్యార్థినికి రెండవవిడత గా ?19,000 ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే స్థానిక భాస్కరపురం ప్రాంతానికి చెందిన నాంపల్లి విజయ్ కుమార్,వాహిని దంపతుల కుమార్తె మహాలక్ష్మి ఇటివల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 950 అత్యుత్తమ మార్కులు సాధించింది. %జూా% ( చార్టెడ్ అకౌంటెంట్ ) చదవాలనే తన కలను నిజం చేసుకొనుటకు గాను ఆర్థిక సాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తూ మైత్రీ ఫౌండేషన్ గౌరవ సభ్యులు చదలవాడ దివాకర్ ( ప్రస్తుతం కెనడా లో ఉంటారు ) ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి పేద విద్యార్థిని గుంటూరు మాస్టర్ మైండ్స్అకాడమీ లో చేరుటకుగాను గతంతో సాయం అందించడం జరిగింది. మరలా 2 వ విడత గా ? 19,000 ఆర్థిక సాయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయమని కోరగా ఈరోజు ఆ విద్యార్థినికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి తల్లితండ్రులు దాత చదలవాడ దివాకర్ కి మరియు మైత్రి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ %ఖ%. వేణుకుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మేక వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల చౌదరీబాబు తాడికొండ చిన్నా



**ఘంటసాల, (ఆకాంక్ష న్యూస్):** కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు మేక శ్రీనివాసరావు గారి నూతన గృహప్రవేశం కార్యక్రమనికి వారి ఆహ్వానం మేరకు ఘంటసాల మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా)లు హాజరై, నూతన భవనంలోకి అడుగు పెట్టబోతున్న, మేక పాములు దంపతులకు శుభాకాంక్షల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ జనసేన అధ్యక్షులు కొండవీటి నాని, కూటమి నాయకులు కటారి తాతయ్యా, కొండవీటి కోటి, జీళ్ళ శ్రీనివాస్, గాదె వెంకట దుర్గా ప్రసాద్, మేక అనంత్, పావులూరి పసి, ఘంటసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



**నందిగామ, (ఆకాంక్ష న్యూస్):** నందిగామ పట్టణం రైతుపేట వెంకటేశ్వర కళ్యాణ మండపం లో కంచర్ల చార్లెస్ కుమారుని వివాహానికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి హాజరై వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# పేద విద్యార్థినులు ప్రతిభతో ఎదగాలి: టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు

## టెన్త్ టాపర్లకు గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



**అవనిగడ్డ, (ఆకాంక్ష న్యూస్):** పేద విద్యార్థినులు ప్రతిభతో ఎదగాలని టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని టీడీపీ మండల కార్యాలయంలో గోగినేనిపాలెం జిల్లాపరిషత్ హైస్కూలులో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను టీడీపీ ఆధ్వర్యంలో చిట్టిబాబు సత్కరించారు.500పైగా మార్కులు పొందిన విద్యార్థినులు కోనేరు వల్లి కుమారి (541-వెలివోలు), యలకొండ నాగ సాయిలక్ష్మీ (531-చిన్నకళ్ళేపల్లి), ములగాలపల్లి హాసిని (524- చిన్నకళ్ళేపల్లి)లకు గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15వేలు ఆర్థికసాయం అందచేశారు.చందన నరసింహారావు, లింగం బాబురావు, అడపా వెంకటేశ్వరావు, అన్నపరెడ్డి రాందాస్, గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ప్రవీణ్, చెన్ను బాబురావు పాల్గొన్నారు.

# వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్..

- హోరా హోరీగా జరుగుతున్న బీచ్ కబడ్డీ పోటీలు.....
- ప్రజల ఆదరణతో చెలరేగి ఆడుతున్న క్రీడాకారులు.....



**మచిలీపట్నం,(ఆకాంక్ష న్యూస్):** వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్ మారుతుందని రాష్ట్ర ఘనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం బీచ్ లో శుక్రవారం మంత్రి మాట్లాడుతూ బీచ్ క్రీడలకు మచిలీపట్నం ఎంతో అనువైందని భవిష్యత్తు లో బీచ్ క్రీడలకు హబ్ గా మచిలీపట్నం మారుతుందన్నారు. ప్రజలు కూడా ఉత్సాహంగా బీచ్ ఫెస్టివల్ లో పాల్గొంటున్నారన్నారు. మచిలీపట్నంలో ముసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న 12 వ జాతీయ బీచ్ కబడ్డీ సీనియర్ పురుషులు మరియు మహిళల పోటీలు అంగరంగ వైభవంగా గురువారం రాత్రి 7 గంటలకు మొదలై అర్థ రాత్రి వరకు జరిగాయి.ఈ పోటీలకు దేశం నలుమూల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు 22 టీమ్ లు, పురుషులు 23 టీములు పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్ లలో పాల్గొన్న టీమ్ లు అందులో గెలుపొందిన జట్ల వివరాలు.సీనియర్స్ మహిళల జట్ల పోటీల వివరాలు.బీహార్ పై ఉత్తరప్రదేశ్ జట్టు 50/5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. గోవా పై హర్యానా జట్టు 49/6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.డిల్లీ పై ఆంధ్రప్రదేశ్ జట్టు 53/17 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. విదర్భ పై హిమాచల్ ప్రదేశ్ జట్టు 60/16 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. తెలంగాణ పై వెస్ట్ బెంగాల్ జట్టు 47/46 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. పాండిచ్చేరి పై పంజాబ్ జట్టు 52/19 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.ఉత్తరాంచల్ పై తమిళనాడు జట్టు 59/55 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.కర్ణాటక పై రాజస్థాన్ జట్టు 55/12 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. పురుషుల విభాగం జట్ల పోటీల వివరాలు. డిస్సా పై కేరళ జట్టు 51/41 పాయింట్ ల తేడాతో విజయం సాధించింది.విదర్భ పై ఢిల్లీ జట్టు 45/10 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. చత్తీస్గడ్ పై మహారాష్ట్ర జట్టు 54/18 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. జార?ండ్ పై హర్యానా జట్టు 55/14 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.తెలంగాణ పై ఆంధ్రప్రదేశ్ జట్టు 49/22 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.కర్ణాటక పై ఉత్తరాఖండ్ జట్టు 47/26 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.పాండిచ్చేరి పై ఉత్తర ప్రదేశ్ జట్టు 58/32 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.మధ్యప్రదేశ్ పై తమిళనాడు జట్టు 48/33 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.

# లక్ష్యాలకు అనుగుణంగా కాలువల్లో అభివృద్ధి పనులు:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## విన్నకోట గ్రామంలోని పోల్ రాజ్ మేజర్ డ్రైన్లో పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము

- ప్రతి ఎకరాకు నీరందిస్తాం:ఒక్క ఎకరా కూడా ముంపు బారిన పడనివ్వం
- నీటి సంఘాల పనితీరును రైతులు అభినందిస్తున్నారు....
- గుడివాడకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిన... సీఎం చంద్రబాబు, మంత్రి రామానాయుడుకు ధన్యవాదాలు



**గుడ్లవల్లేరు, (ఆకాంక్ష న్యూస్):** గుడివాడ నియోజకవర్గంలోని డ్రైన్లు, ఇరిగేషన్ కాలువల్లో అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని, ఒక్క ఎకరాను కూడా ముంపు బారిన పడనివ్వమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలోని పోల్ రాజ్ మేజర్ డ్రైన్ లో రూ.20 లక్షలతో పూడిక తీత పనులను రైతాంగంతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము, స్వయంగా ప్రోక్లెన్ నడుపుతూ కాలువలో పూడిక తొలగించారు.డ్రైనేజీకు 15 ఏళ్లుగా పూడిక తీయకపోవడంతో, భారీ వర్షాలు వరదలు వచ్చిన సమయంలో ఎంతో నష్టపోయామని స్థానిక రైతులు ఎమ్మెల్యే రాము వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతాంగ వ్యవస్థ సర్వనాశనమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గుడివాడలో ఇరిగేషన్ కాలువలు, డ్రైనేజీల నిర్వహణ లేకపోవడంతో అవి దారుణ స్థితికి చేరుకొని, రైతాంగాన్ని నష్టాల పాలు చేశాయన్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించి రెండేళ్ల క్రితం సొంత ఖర్చులతో ప్రోక్లైన్ ఏర్పాటుచేసి రైతులకు సహాయంగా ఉన్నామన్నారు.రైతాంగ కష్టాలను ప్రత్యక్షంగా చూసినా నాకు వారి సమస్యలు తెలుసన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో లక్ష్యాలు నిర్దేశించుకుని రైతాంగానికి మంచి జరిగేలా కాలువలు,డ్రైన్లలో చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు.తాను అడిగిన వెంటనే గుడివాడకు ప్రత్యేకంగా నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు, మంత్రి రామానాయుడులకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. నిధులు సద్వినియోగం అయ్యేలా నీటి సంఘాలు రైతుల భాగస్వామ్యంతో చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ డీ.ఈ గణపతి, ఏ.ఈ కుమార్, కూటమి నాయకులు పామర్తి సత్తిబాబు పామర్తి గోపాలకృష్ణ, కాగిత విజయ సారథి, పామర్తి అనిల్, పండే శ్రీను, చేకూరు జగన్ మోహన్ రావు, గరికపాటి రాంబాబు, గరికిపాటి వెంకటేశ్వరరావు, పెన్నేరు రమేష్ బాబు, పేర్ని జగన్,డి.సి చైర్మన్ పాలేటి ఆంజనేయులు, అడుసుమిల్లి రాము, నందం సుధాకర్, బోడి వెంకటేశ్వరావు, ఏరికపాటి శ్రీనివాసరావు, తుమ్మలచర్ల లక్ష్మనరావు,బీవీ కిషోర్, కొనపురెడ్డి నాగరాజు,కనపర్తి తరుణ్,బండి శ్రీకాంత్, పెనుమాలా కాంతారావు, పేర్ని బాబురావు, పేర్ని మురళి, పేర్ని వెంకటేష్ రావు, పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ.. తొలిరోజు ప్రశాంతం:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## సెషన్-1లో 87.65 శాతం మంది అభ్యర్థుల హాజరు

## ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట భద్రత

## నిరంతర పర్యవేక్షణతో సజావుగా పరీక్షల నిర్వహణ



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్):** మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో 1,150 మంది అభ్యర్థులకుగాను 1,008 (87.65 శాతం) మంది హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పీఎస్సీఎంఆర్)లోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



# నేను పారిపోయాను...దొంగను కాను

**లండన్,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** బ్యాంకులకు రూ.వేల కోట్లు- ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా ఓ పాడ్కాస్ట్లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను భారత్ను వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు. భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు- విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆర్సిబి విజయంతో మాల్యాచేసిన పోస్ట్పై వివాదంచెలరేగింది. ఆయన దొంగ అంటూ వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చి ఎగవేతలను కట్టేయాలని సూచించారు. ఈ క్రమంలో మాల్యా స్పందించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసని మాల్యా అన్నారు. కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నట్లు- తెలిపానన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు.

## మసులా బీచ్ ఫెస్టివల్లో హెలీ రైడ్స్ ప్రారంభం

హెలీ రైడ్ తో బీచ్ పరిసరాలను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం(ఆకాంక్ష న్యూస్):** మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్-2025 లో భాగంగా హెలీ రైడ్స్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ లో బీచ్ పరిసర ప్రాంతాలతోపాటు మసులా బీచ్ కి వచ్చే పర్యాటకులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు.దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఈవెంట్ గా గుర్తింపు పొందిన ఈ ఫెస్టివల్ జూన్ 5 నుంచి 8 వ తేదీ ఆదివారం వరకు కొనసాగనుంది.



## జాతీయ కయాకింగ్ పోటీలను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్):** మొట్టమొదటి సరిగా మన రాష్ట్రం లో కయాకింగ్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. విదేశాలను తలపించేలా వాటర్ స్పోర్ట్స్ కేంద్రంగా మసులా బీచ్ ఫెస్ట్ దేశంలో ఎక్కడ లేని విధంగా ఓకే బీచ్ వేదికగా సాంస్కృతిక, సాహస, మరియు క్రీడ కార్యక్రమాలు నిర్వహించి పర్యటక అభివృద్ధికి దిశగా మచిలీపట్నం బీచ్ అడుగులు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ కృషి ఎనలేనిదని కొనియాడారు. కయాకింగ్ క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపిన మంత్రి కొల్లు రవీంద్ర.అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ నిర్వాహకులు పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో మొదట 14 ఏళ్ల బాలుర 500 మీటర్ల కాయకింగ్ విభాగంలో చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన సౌరబ్ సాహు, తమిళనాడు రాష్ట్ర నికి చెందిన రియాస్ ఖాన్, మొహమ్మద్ ఇర్ఫాన్ వరుసగా మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు,బాలికల 14ఏళ్ల విభాగంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన చరిత శ్రీ, మహారాష్ట్ర కు చెందిన సాయి క్షీర్శజ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వర్షిత వరుస మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు.

## మసుల బీచ్ ఫెస్టివల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫుడ్ కోర్ట్

వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వంటకాల రుచులు

**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్):** మసుల బీచ్ ఫెస్టివల్ లో వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వివిధ రకాలైన ఫుడ్ స్టాల్, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాల్స్ ఏర్పాటు చేశారు.

### ప్రత్యేక స్థాలులో బందరు లడ్డు

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బందరు కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బందరు లడ్డు, బందర్ హల్వా రుచులు ఆస్వాదించేందుకు ప్రత్యేక స్థాలు కేటాయించగా బీచ్ ఫెస్టివల్ కు విచ్చేసిన అశేష జనవాహిని బందరు లడ్డు రుచులు ఆస్వాదిస్తున్నారు.అనకాపల్లి జిల్లాకు చెందిన మాడుగుల హల్వా, గోదావరి జిల్లాలకు చెందిన ప్రత్యేక వంటకాలు స్టాల్స్ ఏర్పాటు చేశారు.

### పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో....

జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇమిటేషన్ జ్యువెలరీ మైక్రో ప్లేటింగ్ నగలు, ఆభరణాలు, బేవరేజెస్, ఫ్రూట్ పల్ప్, కోసియార్ కాజు వంటి స్టాల్స్ ఏర్పాటుతోపాటు %ూూాజూూా ( ూాంంశీఎఱఖ్‌ఱశీఅ శీట ూఖుఎఎ జుఅ్‌తీవజూతీవఅవబతీం శీట-ూా%) ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, లేసుల అమ్మకాలు,

### చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో.....

జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు, ఏర్పాటు చేశారు.

ఆప్కో వస్త్రాలు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు

విజయ కృష్ణ మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తులు

### ఉచిత న్యాయ సహాయం గురించి.....

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లో ఉచిత న్యాయ సహాయం గురించిన సమాచారంతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.డి ఆర్ డి ఎ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించారు. అమ్యూజ్మెంట్ సంబంధించి చిన్నారులకు జైంట్ వీల్ కొలంబస్ తదితర వినోదం అందించే ఏర్పాట్లతో బీచ్ ఫెస్టివల్ ఆకర్షణీయంగా ఆహ్లాదంగా తీర్చిదిద్దారు.




# పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

**(ఆకాంక్ష న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవర్లను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుఉ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా



పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహించేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

- పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం
- ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం

**న్యూఢిల్లీ,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

## పత్తి సాగుకే రైతుల మొగ్గు:సోయాతో నష్టాలు తప్పవన్న భయం

**ఆదిలాబాద్,జూన్6 (ఆకాంక్ష న్యూస్):** ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

